


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 79 | శుక్రవారం 18 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 79 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 FRIDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (%ఔజుఖీ%) 'యంగ్ గ్లోబల్ లీడర్' (స్త+యా%)-2025 గా ఎంపికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రామ్మోహన్ నాయుడికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.రామ్మోహన్ నాయుడికి లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు పట్ల చంద్రబాబు స్పందిస్తూ, ఇది రామ్మోహన్ నాయుడి అంకితభావం, కృషి, దార్శనికతకు లభించిన సరైన గౌరవమని కొనియాడారు. "యువ వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఇప్పుడు ప్రపంచ వేదికపై 'యంగ్ గ్లోబల్ లీడర్'గా గుర్తింపు పొందడం తెలుగువారందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు.రామ్మోహన్ నాయుడి నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధత యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన ప్రశంసించారు. ఈ గుర్తింపుతో రామ్మోహన్ నాయుడు దేశానికి, రాష్ట్రానికి మరింత సేవ చేసేందుకు ఉత్తేజితుడవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంలో కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## వైఎస్ జగన్ ఆస్తుల కేసులో కీలక పరిణామం...!



అమరావతి: ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. దశాబ్దానికి పైగా దర్యాప్తు జరుగుతున్న ఈ కేసుల్లో ఈడీ, సీబీఐ నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నట్లు ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్లు కూడా దాఖలైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు వేగం పెంచాయి. ఈ నేపథ్యంలో ఇవాళ ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న దాల్మియా సిమెంట్స్ కు ఈడీ భారీ షాకిచ్చింది. దీంతో రాబోయే రోజుల్లో ఎలాంటి పరిమాణాలు చోటు చేసుకోబోతున్నాయనే టెన్షన్ నెలకొంది.గతంలో వైఎస్ ప్రభుత్వ హయాంలో కడప జిల్లాలోని 417 హెక్టార్ల సున్నపురాయి గనుల్ని దాల్మియా సిమెంట్స్ కు లీజుకు అప్పగించింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నట్లు సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ లీజులు పొందేందుకు అప్పట్లో దాల్మియా సిమెంట్స్ జగన్ సాయం తీసుకున్నట్లు సీబీఐ ఆరోపిస్తోంది. దీనిపై ఇప్పటికే ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో దాల్మియా సిమెంట్స్ కు చెందిన రూ.793 కోట్ల విలువైన ఆస్తుల్ని ఇవాళ ఈడీ అటాచ్ చేసింది.దాల్మియా సిమెంట్స్ అప్పట్లో జగన్ కు ఈ లీజు ఇప్పించినందుకు ప్రతిఫలంగా రూ.150 కోట్ల ముడుపులు చెల్లించినట్లు సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఇందులో దాల్మియా సిమెంట్స్ మరో సంస్థ రఘురామ్ సిమెంట్స్ లో 95 కోట్ల విలువ చేసే షేర్లతో పాటు 55 కోట్లు హవాలా మార్గాల్లో జగన్ కు చెల్లించినట్లు అభియోగాల్లో తెలిపింది. దీంతో మనీలాండరింగ్ కింద ఈడీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ దాల్మియా సిమెంట్స్ ఆస్తుల్ని అటాచ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.ఇప్పటికే జగన్ అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ ఛార్జిషీట్లు దాఖలు చేసింది. అయితే ఇందులో విచారణ కూడా నానాటికీ ఆలస్యమవుతోంది. దీనిపై ఇప్పటికే సుప్రీంకోర్టుతో పాటు తెలంగాణ హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇప్పుడు ఈడీ అటాచ్ మెంట్ నేపథ్యంలో పెండింగ్ లో ఉన్న కేసులపై విచారణ వేగం పుంజుకుంటుందని భావిస్తున్నారు. అదే జరిగితే ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న వారందరికీ ఇబ్బందులు తప్పకపోవచ్చు.

## హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ




అమరావతి: ఏపీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ తగిలింది. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన రేపు ఉదయం తమ ముందు విచారణకు హాజరుకావాలంటూ సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో మిథున్ రెడ్డి వేసిన పిటిషన్ పై ఈరోజు విచారణ జరిగింది. తనను న్యాయవాదుల సమక్షంలో విచారించాలనే మిథున్ రెడ్డి విన్నపం పట్ల హైకోర్టు సానుకూలంగా స్పందించింది. విచారణ అధికారులు చేయి చేసుకుని, దుర్భాషలాడే ప్రమాదం ఉందని మిథున్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో, విచారణ సమయంలో మిథున్ తరపు న్యాయవాదులను సిట్ కార్యాలయంలోకి అనుమతించాలని కోర్టు ఆదేశించింది. అయితే, విచారణకు న్యాయవాదులు ఆటంకం కలింగించవద్దని తెలిపింది. విచారణ సందర్భంగా ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న మిథున్ రెడ్డి విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. సీసీటీవీలో కనిపించేలా విచారణ జరపాలని సిట్ ను ఆదేశించింది. ఆడియో, వీడియో రికార్డింగ్ కు అనుమతిని ఇవ్వలేమని పిటిషనర్ కు తెలిపింది. మిథున్ రెడ్డి రేపు ఉదయం 10 గంటలకు విజయవాడ సీపీ కార్యాలయంలోని సిట్ కార్యాలయానికి రావాల్సి ఉంది.మరోవైపు మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టు ఇప్పటికే స్వల్ప ఊరటను కల్పించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించాలని మిథున్ రెడ్డిని ఆదేశించింది.

## కేంద్రానికి బిగ్ షాక్

### వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు స్టేటస్ కో...!



న్యూఢిల్లీ : పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించిన వివాదాస్పద వక్ఫ్ చట్టంపై ఇవాళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. పలు వివాదాస్పద క్లాజ్ లతో కూడిన వక్ఫ్ చట్టంపై దాఖలైన 73 పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ఇవాళ దీనిపై ముందుకెళ్లొద్దని కేంద్రాన్ని ఆదేశించింది. అలాగే తమ ఆదేశాలపై అభిప్రాయం చెప్పాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీంతో ముస్లింలకు ఊరట దక్కినట్లయింది.దేశంలోని ముస్లిం దాతృత్వ ఆస్తుల నిర్వహణను నియంత్రించే చట్టాలలో మార్పులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో ఇవాళ రెండోరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తదుపరి విచారణ వరకు "వక్ఫ్ నియామకాలు ఉండవని, అలాగే ప్రస్తుత స్థితిలో ఎలాంటి మార్పు ఉండదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు దీనిపై స్టేటస్ కో విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను చేర్చడం వంటి చట్టంలోని కొన్ని భాగాల అమలును సుప్రీంకోర్టును మే 5 వరకూ నిలిపేస్తూ ఆదేశాలు ఇచ్చింది. అప్పటి వరకు ఈ చట్టంలోని 'వక్ఫ్ బై యూజర్' నిబంధనను కూడా డీనోటిఫై చేయరాదని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. అప్పటివరకూ వక్ఫ్ బోర్డులకు ఎలాంటి నియామకాలు జరగవని కేంద్రం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది.వక్ఫ్ చట్టంలో భారీ మార్పులు చేస్తూ కేంద్రం తెచ్చిన వివాదాస్పద సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయసభల్లోనూ కేంద్రం ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కూడా లభించడంతో చట్టంగా మారింది. అయితే దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 73 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై నిన్న విచారణ జరిపిన సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సిద్ధమైంది. అయితే కేంద్రంతో పాటు ప్రతివాదులుగా ఉన్న ఆరు బీజేపీ పాలిత రాష్ట్రాల లాయర్లు వద్దని కోరారు. ఈ చట్టంలోని పలు క్లాజ్ లపై సుప్రీంకోర్టు నిన్న అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇవాళ జరిగిన విచారణలో ఏకంగా స్టేటస్ కో ఇచ్చేసింది.

## ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు లైన్ క్లియర్-ఆర్డినెన్స్ జారీ..!



అమరావతి: ఏపీలో దశాబ్దాలుగా రిజర్వేషన్ల ఫలాలు అందకుండా దూరంగా ఉండిపోతున్న ఎస్సీలకు ప్రభుత్వం ఇవాళ గుడ్ న్యూస్ చెప్పింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణపై ఇవాళ ఆర్డినెన్స్ జారీ చేసింది. రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇవాళ జీవో జారీ చేసింది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణపై బిల్లు పెట్టి ఆమోదించబోతోంది.ఎస్సీ రిజర్వేషన్లు ఎప్పటి నుంచో అమల్లో ఉన్నప్పటికీ అందులో కొన్ని వర్గాలకే వీటి ఫలాలు అందుతున్నాయన్న ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. వీటికి విరుగుడుగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలనే డిమాండ్ తో మందకృష్ణ మాదిగ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఉద్యమాలు చేశారు. దీంతో గతంలో చంద్రబాబు సీఎంగా ఉండగానే ఎస్సీ వర్గీకరణకు పావులు కదిపారు. దశాబ్దాల పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకునే విధంగా సుప్రీంకోర్టు తాజాగా తీర్పునిచ్చింది.దీని అమలు కోసం ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఇచ్చిన రిపోర్టుపై అసెంబ్లీలో చర్చించి ఆమోదించారు. ఈ మేరకు జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం ఇవాళ ఆర్డినెన్స్ జారీ చేసారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు తర్వాత దీన్ని అమలు చేయకుండా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వొద్దంటూ గతంలో మందకృష్ణ మాదిగ సీఎం చంద్రబాబును కోరారు.దీంతో రాష్ట్రంలో డీఎస్సీ సహా పలు ఉద్యోగ ప్రకటనలు నిలిచిపోయాయి. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడంతో వరుసగా ఉద్యోగ ప్రకటనలు కూడా రాబోతున్నాయి. ఇందులో ముందుగా మెగా డీఎస్సీ ప్రకటన ఐదు రోజుల్లో వస్తుందని మంత్రి నారా లోకేష్ నిన్న ప్రకటించారు. ఇదే క్రమంలో మిగతా ఉద్యోగ ప్రకటనలు కూడా విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

### బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు



అమరావతి: ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది.గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా... 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు..ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

# ఎడిటోరియల్

## ఆర్తవచనం

పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టంపై అభ్యంతరాల వల్ల ముర్షిదాబాద్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోగా, మత సామరస్యంపై దెబ్బతినే పరిణామాలు కనిపిస్తున్నాయి. ముస్లింల హక్కులను క్షీణింపజేస్తుందనే ఆరోపణల మధ్య, రాజకీయ పార్టీలు సంకుచిత ప్రయోజనాల కోసం పరిస్థితిని రాజకీయంగా వినియోగిస్తున్నాయి.మత సామరస్యాన్ని, మైనారిటీ మతస్థుల శ్రేయస్సును కోరుకుంటున్న భారత పౌరులు ఏ ప్రాంతం వారైనా, ఏ మతం వారైనా బెంగాల్ ఘటనలకు వ్యాకులపడుతున్నారు. వక్ఫ్ చట్టంపై నిరసనలు, ఆందోళనలు, ప్రభుత్వ ఆస్తులపై దాడులు, భిన్న సామాజికవర్గాల పరస్పర దాడులతో పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా అట్టుడికిపోతోంది. గత మంగళవారం నాడు ప్రారంభమైన ఈ అరాచకకాండ ఇప్పటికీ తగ్గుముఖం పట్టలేదు. కొత్త వక్ఫ్ చట్టంపై ప్రజల్లో నెలకొన్న గందరగళమే ఈ అలజడికి దారి తీసిందని చెప్పవచ్చు. చట్టాన్ని తీసుకువచ్చిన జాతీయ పాలక పక్షం వారుగానీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీగానీ ప్రజల్లో ఆ చట్టంపై ఒక స్పష్టమైన అవగాహన కల్పించేందుకు శ్రద్ధ చూపక పోగా పరస్పర ఆరోపణలు చేసుకోవడం పరిస్థితులు దిగజారిపోయేందుకు ఆస్కారమేర్పడింది. రాజకీయ అవకాశవాదానికి పాలనా యంత్రాంగ వైఫల్యాలు తోడవడంతో ముర్షిదాబాద్ జిల్లాలోను, బెంగాల్‌లోని ఇతర ప్రాంతాలలోను తీవ్ర అవాంఛనీయ పరిస్థితులు నెలకొన్నాయి.హిందువులు ముస్లింలు ఇరువర్గాలూ ఈ ఆందోళనలు, హింసాకాండకు బాధితులవుతున్నారు. ఏ ఒక్క మత సమూహాన్ని ఈ చర్యలకు పూర్తి బాధ్యులుగా చేయడం సత్యాన్ని గౌరవించడమవదు. స్వతంత్ర భారతదేశంలో మున్నెన్నడూ లేని విధంగా ముస్లిం పౌరులు సమస్త విషయాలలోను వివక్షకు గురవుతున్న తరుణంలో ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం%-%2025ను తీసుకువచ్చింది. పార్లమెంటు ఉభయ సభలలో ఆ బిల్లును హడావుడిగా ఆమోదింప చేసింది. రాజ్యాంగ పరిభాషలో ఉన్న ఈ సవరణ చట్టం వాస్తవంగా ముస్లింలను ఆర్థికంగా దెబ్బతీసే చట్టంబీ మతపరంగా వారిని అగౌరవపరిచే చట్టం అనడంలో సందేహం లేదు. ముస్లింలను అణచివేసేందుకు ఉద్దేశించిన చట్టం. మత ధర్మం ప్రకారం విశాల సమాజం శ్రేయస్సుకై దానం చేసిన ఆస్తి వక్ఫ్. మరి ఆ ఆస్తుల నిర్వహణకు సంబంధించిన బోర్డులో ఆ మతానికి చెందినవారే ఉండడం న్యాయం కదా. ఇతర మతస్థులకు అందులో భాగస్వామ్యం కల్పించడంలో ఔచిత్యమేమిటి? ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను కబ్జాదారులకు అప్పగించేందుకు ఈ కొత్త చట్టం దోహదం చేయడం లేదూ? రాజ్యాంగ నైతికత ఏమయినట్టు? మరి మెజారిటీ మతస్థుల ఆస్తుల నిర్వహణకు కూడా ఇటువంటి నిబంధనను నిర్దేశిస్తారా? సమన్యాయాన్ని పాటించి మత స్వేచ్ఛకు తోడ్పడే చట్టం మాత్రమే భారత రాజ్యాంగ విహితమైనది.ఒక విజ్ఞుడు అన్నట్టు ఈ దేశ చరిత్రలో ముస్లింల స్థానం పాదసూచిక ప్రాయమైనది ఎంత మాత్రం కాదు, మన సమున్నత చరిత్రకు వారు సహ రచయితలు. మరి కొత్తవక్ఫ్ చట్టం వారికి న్యాయం చేస్తుందా? చేయనప్పుడు అది ముస్లింలకు అన్యాయం చేయడమే కాదూ? సహమతస్థులు, తోటి పౌరులకు వాటిల్లిన అన్యాయం విశాల సమాజం శ్రేయస్సునూ దెబ్బ తీయదూ? బహుళ మతాలు వర్ధిల్లుతున్న సమాజంలో ప్రభుత్వాలు చేసే చట్టాలు కేవలం అధిక సంఖ్యాక మతస్థుల అభిప్రాయాలను మాత్రమే ప్రతిబింబించినా లేదా ఇతర మతస్థుల మనోభావాలను మన్నించక, వారి ప్రయోజనాలను దెబ్బతీయడానికి ప్రయత్నించినా ఎవరికీ శ్రేయస్సు నివ్వదు. కొత్త వక్ఫ్ చట్టం ఇటువంటి అవాంఛనీయ పరిస్థితినే కల్పించింది. మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సంవత్సరంలో ఇటువంటి చట్టాన్ని తీసుకురావడమేమిటి? ఒకనాడు కవి తిలక్ బాధాతప్త హృదయంతో ప్రశ్నించినట్టు 'ఇది ఏ నాగరికతకు ఫలశ్రుతి?' బెంగాల్ అసెంబ్లీకి మరో ఏడాది కాలంలో ఎన్నికలు జరగనుండడంతో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు తాపత్రయపడుతున్న తృణమూల్ కాంగ్రెస్, బెంగాల్‌లో అధికారాన్ని కైవసం చేసుకోవడాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న భారతీయ జనతా పార్టీ సంకుచిత రాజకీయాలకు పాల్పడుతున్నాయి. ఎన్నికల తరుణంలో ఈ తరహా ఆరోపణలు సహజమే అయినప్పటికీ రాష్ట్రంలో ప్రభుత్వాధినేతగా రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా శాంతిభద్రతలను పరిరక్షించడమనేది ముఖ్యమంత్రి విద్యుక్త ధర్మం. ఈ నైతిక కర్తవ్య పాలనలోనే తనకూ, భారత ప్రజాస్వామ్యానికి శుభం సమకూరుతుందనే సత్యాన్ని మమతా దీదీ మరచిపోకూడదు.

# రాష్ట్రంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి: కె. విజయా నంద్



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 17 : రాష్ట్రంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి త్రాగునీరు, ఇసుక సరఫరా, స్వచ్ఛఆంధ్ర, సోలార్ విద్యుత్తు,పరిశ్రమల స్థాపన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు ,జిల్లా ఎస్.పిల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఎక్కడ కూడా త్రాగునీటి ఇబ్బంది లు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో త్రాగునీటి ట్యాంకుల కు ఈనెల 20 తేదీలోగా నీటిని నింపుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో పశువులకు అవసరమై న తాగునీటి తొట్టులను నిర్మించడా నికి చర్యలు తీసుకో వాలని ఆయన అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు ఇసుక కొరత లేకుండా సిద్ధం చేసుకో వాలని ఆయన అధికారులకు సూచించారు.మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమరవాణా కాకుండా ప్రత్యేక చెక్ పోస్ట్ లు, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇసుక రవాణా గురించి జిల్లా కలెక్టర్లు జిల్లా ఎస్పీలు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించు కోవాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సోలార్ ప్రాజెక్టులు నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ చేపట్టడా నికి చర్యలు తీసుకో వాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులు చెప్పారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల మున్సిపాలిటీలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కృష్ణ పశ్చిమ కాలువల నుండి నీటిని విడుదల చేయాలని ఆయనకు అధికారులు కోరారు. జిల్లాలో కృష్ణ పశ్చిమ కాలువ క్రింద ఉన్నటువంటి త్రాగునీటి చెరువులను నీటిని కూడా నింపు కోవడానికి నీటిని విడుదల చేయాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాకలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్టుల నిర్మాణాల కొరకు భూసేకరణ చేపట్టాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి




రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 17 : జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టులనిర్మాణాలకుఅవసరమైన భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో త్రాగునీటి సరఫరా , పరిశ్రమలకు భూసేకరణ,ఇసుక రవాణా,స్వచ్ఛ ఆంధ్ర, పరిశ్రమల స్థాపన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ ప్రాజెక్టుల నిర్మాణాలకోసం చీరాల, రేపల్లె డివిజన్ ల్లో భూసేకరణ చేపట్టాలన్నారు. రుతుపవనాలు రాకముందు ప్రజలకు ఇసుక కొరత లేకుండా ముందస్తుగా లక్ష టన్నుల ఇసుకను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా నుండి ఇతర రాష్ట్రాల కు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టులు,నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం గాజులంక -1 ఇసుక రీచ్ నుండి ఇసుక సరఫరా జరుగుతుందన్నారు.గాజులంక -2 ఇసుక రీచ్ త్వరలో ప్రారంభించడము జరుగుతుందన్నారు.జువ్వలదీన్నె ఇసుక రీచ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏజెన్సీ ద్వారా త్వరలో ప్రారంభి స్తారన్నారు. జిల్లాలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కృష్ణ పశ్చిమ కాలువల ద్వారా త్రాగునీటి ట్యాంకుల కు నీరు నింపు కోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. బాపట్ల పట్టణానికి త్రాగునీరు అందించే రక్షిత మంచినీటి పథకానికి కృష్ణ పశ్చిమ కాలువ ద్వారా నీటిని నింపుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. జిల్లాలో జరిగిన ఎం.ఎస్.ఎం.ఇ సర్వే రివాల్యుడేషన్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీలో మూడుసార్లు ఫిర్యాదులు వచ్చిన సిబ్బందిని పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలని అధికారులకు చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, గనులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్,జిల్లా సరఫరాల శాఖ అధికారి విల్లియమ్స్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# 19న ప్రతి గ్రామంలోను స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి




కాకినాడ(రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 17 : జిల్లాలో ఈ నెల 19 వ తేదీన ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛాంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయం నుంచి స్వచ్ఛాంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమపై జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారము - స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము నిర్వహిం చాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం కు సంబంధించి శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం, మైక్ అనౌన్స్మెంట్ లు చేయించి శనివారం రోజున ఏ కార్యక్రమం ఏ ప్రదేశాలలో నిర్వహిచబడుతుందో తెలియజేసి అందరూ పాల్గొనేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ -వేస్టు కు స్టాల్ ద్వార సేకరణ చేస్తున్నట్లు ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో శుభ్రపరచడం చేయవలెను. కంప్యూటర్ సిస్టమ్స్, ప్రింటర్స్, ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్, టేబుల్స్, రాక్స్ ఈ టీ సి శుభ్రం చేసి, %టఅశ్రీవం% చక్కగా సర్దుకోవాలని సూచించారు. అన్ని కార్యాలయాలలో ఈ- వేస్టు కు సంబంధించిన వస్తువులను సేకరించి ఒక చోట అనగా కిస్క్/కలెక్షన్ డ్రమ్ ఆర్ బాక్స్ లను ఏర్పాటు చేసి నిల్వ చేయాలన్నారు. అన్ని మేజర్ మరియు హెడ్ క్వార్టర్ గ్రామ పంచాయతీ లలో కిస్క్/స్టాల్స్ ఏర్పాటు చేసి అన్ని కార్యాలయాలు, సంస్థలు మరియు ప్రజల నుండి ఈ -వేస్టు ను సేకరించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఈ-వేస్ట్ జనరేట్ చేసే సంస్థలు మరియు ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన పెంచుకోవడమే కాకుండా ఈ వేస్ట్ డిస్పోసల్ తమ బాధ్యతగా స్వీకరించి ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకై కృషి చేయవలెను. ఈ వేస్టు కు సంబంధించిన పోస్టర్ ను జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఏర్పాటు చేసి అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ-వెస్టు వల్ల ఆరోగ్యం మరియు పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.ఈ వెస్ట్ కు సంబంధించిన ప్రతి గ్రామం లో అవగాహన ర్యాలీలు, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించవలెను. ప్రతి గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ఏప్రిల్ నెల థీమ్ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలన్నారు.జిల్లా స్థాయిలో ఐడెంటిఫై చేసిన ఈ వేస్ట్ స్క్రాప్ డీలర్స్ ద్వారా డిస్పాజ్ చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఈనెల 19 వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి , ప్రజలకు కలిగే మేలు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్ లైన్ లో పొందు పరచాలన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలపై రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. శ్రద్ధతో నిక్కచ్చిగా కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు.సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మండల తహశీల్దారు, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలి



**ఏలూరు,**ఏప్రియల్, 17 ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్ లో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు నగరంలో త్రాగునీటి సమస్యలేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీసీ అనంతరం అధికారులతో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా మరియు ఎంఎస్ఎమ్ఈ డేటా తేడాలు ఉండరాదన్నారు. ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎం ఎస్ ఎం ఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, ఇరిగేషన్ ఎస్ ఈ నాగార్జునరావు, ఆర్ డబ్ల్యూఎస్ఇ సత్యనారాయణ, డిఎస్ఓ ప్రతాప్ రెడ్డి, డిఐసి జిఎం సుబ్రహమణ్యేశ్వరరావు, కాలుష్య నియంత్రణామండలి ఈఈ వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏప్రిల్ 20వ తేదిన మెగా ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం, (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 17 : స్వర్ణాంధ్ర విజన్ - 2047 సాధకులు, నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు 75వ పుట్టినరోజు పురస్కరించుకొని మీ ఆరోగ్యం- మా బాధ్యత అనే నినాదంతో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఈ నెల ఏప్రిల్ 20న ఉదయం 9 గంటలకు రామచంద్రపురం విఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన అపోలో, మెడీ కవర్, మెడ్ వే సంజీవని, అగర్వాల్ కంటి ఆసుపత్రి తదితర ఆసుపత్రుల నుంచి వైద్యులు పాల్గొని ఉచిత వైద్య సేవలు,ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులకు, స్త్రీల( గైనిక్ ) సమస్యలకు నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, టు డి ఎకో, బిపి, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు.రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవ్యాంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్టు మంత్రి సుభాష్ ఈ సందర్భంగా తెలిపారు.

# గెలుపు-ఓటమి సమానంగా స్వీకరించాలి : జిల్లా ఎస్పీ బిందు మాధవ్



కాకినాడ రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 17 : గెలుపు-ఓటమి సమానంగా స్వీకరించాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు.జేఎన్టీయూకేలో జరిగిన క్రీడా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొనే వారి సంఖ్యను చూసి భయపడుతున్నారని, కానీ ఉన్న ఉద్యోగాల్లో తనకు కావాల్సింది ఒకటేనని గుర్తు చేసుకుని, పోటీ పరీక్షలకు సంసిద్ధం అయ్యి విజయం సాధించాలన్నారు.క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతుందని, గెలుపోట ములను సమానంగా స్వీకరించడం లాంటివి ద్వారా గ్రహించగలు గుతామన్నారు.క్రీడల ద్వారా ఆరోగ్యం, ఉల్లాసం కలుగుతాయని ప్రతి ఒక్కరు ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ ప్రసాద్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, క్రీడాకారులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం క్రీడలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు.

# ఎస్సీ వర్గీకరణకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

ప్రత్తిపాడు (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 17 : దళితుల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఎస్సీ వర్గీకరణ బిల్లు మంత్రి మండలి ఆమోదంతో మరోసారి రుజువైందని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు బొండాడ నారాయుడు,కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బచ్చల నాగశివ,రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు,ఎస్సీ నాయకలు పలివెల సతీష్,రాజాల చిట్టిబాబు అన్నారు.ఈ సందర్బంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత నాయకులతో సమావేశమై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసారు.ఈ సందర్బంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే సత్యప్రభకి రుణపడి ఉంటామని అన్నారు.సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు దళిత నాయకులతో కలిసి వారు హర్షం వ్యక్తం చేశారు.షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు,వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టారని,ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్ ను సిద్ధం చేసారని తెలిపారు.ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించారని, గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం,గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం,గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు వారు తెలిపారు.విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ఎస్సీ ఉపకులాల ఏకీకృత,సమానమైన పురోగతి కోసం ఈ నిర్ణయం తీసికోవడం ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలమని భావిస్తున్నట్లు వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దళితులకు పెద్దపీట వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడ్డా రాజేంద్రప్రసాద్, చింతపల్లి నూకారావు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రథమ స్థానం సాధించిన ఇంటర్ విద్యార్థినిని సత్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ జిల్లా (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 17 : పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జ్యోతుల సాయి జ్యోతిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 983 మార్కులు సాధించి కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి స్థానం సాధించిన సందర్భంగా గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాయి జ్యోతి సత్కరించి రూ.పదివేల చెక్కును అందజేశారు. ఇదే పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సాయి జ్యోతికి సూచించారు. సాయి జ్యోతి చదువుకోవడానికి చక్కటి ప్రోత్సాహన్ని అందించిన తల్లిదండ్రులను, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నితిపూడి గోవిందు, తల్లిదండ్రులు సత్తిబాబు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప



పెద్దాపురం (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 17 : కాకినాడ జిల్లా సామర్లకోట యార్లగడ్డ సుబ్బారావు రైతు భవన్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మరియు కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ తుమ్మల రామస్వామి గారు మరియు సామర్లకోట ఎండిఓ,ఎమ్మార్వో తదితర అధికారులు టౌను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వక్ఫ్ సవరణ చట్టం - పర్యవసానాలు సదస్సు

**జయప్రదం చేయాలని ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ పిలుపు...**

కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 17 : రఘుపతి వెంకటరత్నం నాయుడు ( ఆర్.వి.ఎన్.) స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఈనెల 19 వ తేదీ శనివారం సాయంత్రం 5.30 ని లకు కాకినాడ కచేరిపేట యుటిఎఫ్ హెూం లో "వక్ఫ్ చట్ట సవరణ - పర్యవసానాలు" అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై ప్రతి నెలా యుటిఎఫ్ హెూం లో సదస్సు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అన్నారు. తాజాగా 19 వ తేదీ జరుగుతున్న సదస్సు లో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. చిస్టీ ముఖ్యవక్తగా ప్రసంగిస్తారని, ప్రముఖ న్యాయవాది మహ్మద్ జవహర్ అలీ అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సదస్సు కి అందరూ ఆహ్వానితులే అని గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజనీతిజ్ఞుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 17 : భారతదేశానికి రాష్ట్రపతిగా సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తాత్వికవేత్త, రాజనీతిజ్ఞుడని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్థంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రభావవ%శీ% తమైన, విశిష్టమైన పండితులలో ఆయన ఒకరని అన్నారు. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్గా పనిచేశారని అన్నారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ కోసం ఏర్పడిన హెల్పజ్ ఇండియా వ్యవస్థాపకులలో ఒకరని అన్నారు. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతిగా పదవిని చేపట్టి తర్వాత రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించారన్నారు. భారతదేశంలో అత్యున్నత పురస్కారమైన' భారతరత్న' పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ సర్వేపల్లి 1975 ఏప్రిల్ 17న చెన్నైలో కాలం చేశారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ కార్మికుల రిటైర్మెంట్ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలి

- స్కావెంజర్స్ ను ప్రభుత్వం సన్మానిస్తూ వారికి రిటైన్మెంట్ బెనిఫిట్స్ అన్ని వర్తింప చేయాలి...
- ఏ ఐ టి యూ సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్...



సామర్లకోట (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 17 :ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘ సామర్లకోట కమిటీ ప్రధాన కార్యదర్శి కశిం కోట కిషోర్ అధ్యక్షతన స్థానిక సామర్లకోట పురపాలక సంఘం ఎదుట పురపాలక పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం ఉదయం నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, పట్టణ ఏఐటియుసి నాయకులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి



బోడకొండ హాజరయ్యారు. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ రిటైర్మెంట్ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ కార్మికులకు వెంటనే వర్తింప చేయాలని, రిటైర్మెంట్ పేరుతో కార్మికుల నుండి విధుల నుండి తొలగిస్తున్నారని తొలగించడం వల్ల సిబ్బంది కొరత ఏర్పడుతుందని, జనాభా కనుగొనంగా తగు సిబ్బంది లేనందున పారిశుద్ధ్యం కుంటిబడుతుందని, డిప్యూటేషన్ పేరుతో నియమించిన సిబ్బందిలను ఆఫీసులలో, రాజకీయ నాయకులు ఇంట్లో తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగి స్తున్నారని, దీనివల్ల కార్మికుల కొరత ఏర్పడు తుందని ఈ పని భారాన్ని ఇతర కార్మికులపై మోపి ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, సచివాల సెక్రటరీలు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని, ఇవి తక్షణమే మానుకోవాలని, డిప్యూటీషన్ పేరున ఉన్న సిబ్బందిచే పాశుద్ధ పనులు చేయించడం లేదా జనాభా కనుగొనంగా సిబ్బంది పెంచడం మా ప్రజా ప్రతినిధులు పురపాలక సంఘం పనులు పై దృష్టి సారించాలని పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, స్కావెంజర్స్ ను ప్రభుత్వం ఆధ్వర్యంలో వారిని సన్మానించాలని, వారికి పూర్తిస్థాయిలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్ని వర్తింపచేయాలని, ప్రభుత్వం చిత్తుచిద్దితో వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రసాద్ అన్నారు. పెద్దిరెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు 60 సంవత్సరాల పాటు దుర్భరమైన జీవితాలు గడిపారని, వారి సేవలను వినియోగించుకున్న ప్రభుత్వం వారిని గుర్తించాలని, ప్రమాదకరమైన కరోనా సమయంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని మరిచిపోవద్దని, వారిని ప్రభుత్వం గుర్తించి వారసత్వపు పనులు అప్పగించాలని, రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పారిశుధ్య కార్మికుల పట్ల రాజకీయ కక్ష సాధింపు వేధింపులు కార్మికుల పట్ల మానుకోవాలని ఆయన అన్నారు. కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తికాకుండానే కార్మికులపై వేటు ప్రారంభించిందని ఆయన మండిపడ్డారు. పారిశుధ్య కార్మికులపై ఈ ప్రభావం చూపిస్తున్నారని, ఔట్సోర్సింగ్ కార్మికులను రిటైర్మెంట్ పేరుతో విధుల నుండి తొలగిస్తూ వారిని ఇంటికిపంపే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు, కార్మికులు ఎన్నుకున్నందుకు ప్రభుత్వము వంకర బుద్ధి బయట పడుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం పునరఆలోచన చేసి ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఆప్కాస్ ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ తక్షణమే పర్మిట్ చేయాలని, కార్మిక ఉద్యమాలకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్ గారికి అందజేయడం జరిగి ంది.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బొత్స శ్రీను, మల్లిపూడి లక్ష్మి, మిరియాల పెద్ద, చెన్న వెంకటేశ్వర్లు, చిడతా వరలక్ష్మి, కసింకోట ఆనందరావు, సింగంపల్లి అప్పారావు,బంగారు వెంకన్న, తాతపూడి శ్రీనివాసరావు, గుడుపు దుర్గాప్రసాద్ నాగాళ్ల బంగారాజు, చింతల లావరాజు, సింగంపల్లి అనంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

## వేటాడేందుకు వచ్చి ఉచ్చులో చిక్కి ప్రాణం కోల్పోయిన రెండేళ్ల చిరుత.. ఈ పాపం ఎవరిది..?



అమరావతి: వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న చిరుత ప్రాణాలను కాపాడుకోవడానికి పోరాడి పోరాడి చివరకు ఓడిపోయింది. చిరుతను కాపాడడంలో అటవీశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. చిరుత మృతిపై పరిసర ప్రాంతంలోని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేయడమే కాకుండా.. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు.అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం పొన్నూటిపాలెం అడవి పక్కన పొలం సమీపంలో వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులో రెండు సంవత్సరాల వయసు కలిగిన చిరుత చిక్కుకుంది. బుధవారం తెల్లవారుజామున ఉచ్చులో చిక్కుకున్న చిరుత ఉదయం 11 గంటల వరకు బాగానే ఉంది. ఆ తర్వాత చనిపోయిందని గ్రామస్థులు చెబుతున్నారు. అటవీశాఖ అధికారులు మాత్రం చిరుతకు ఎలాంటి ప్రాణాపాయం లేదని రిస్క్యూ టీం సహకారంతో ద్వారా దాన్ని కాపాడి తిరిగి అడవులకు పంపిస్తామని భరోసా కల్పించారు.కానీ చిరుతకు గన్ ద్వారా మత్తుమందు ఇవ్వడానికి సామగ్రి అంతా సిద్ధం చేసినప్పటికీ షూటర్ సకాలంలో రాలేదు. అతని కోసం అటవీశాఖ అధికారులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. చివరకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా చిరుత ఉచ్చులోనే తుది శ్వాస విడిచింది. అటవీ ప్రాంతం సమీపంలోని పంటలను వన్యప్రాణుల నుంచి కాపాడుకునేందుకు రైతులు పొలాల చుట్టూ కంచె వేసుకోగా, అటుగా వచ్చిన చిరుత అందులో ఇరుక్కు పోయింది.రాత్రి సమయంలో ఉచ్చులో ఇరుక్కుని బయటకు రాలేకపోయింది చిరుత. దీంతో చిరుతను కాపాడేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నించారు. ఉదయం 8 గంటల సమయంలో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చిన స్థానికులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల దాహంతో ఉన్నట్లు గుర్తించారు. పైప్ ద్వారా అయినా నీటిని అందించే ప్రయత్నం చేసిన స్థానికులను ఫారెస్ట్ అధికారులు అటు వైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో ముందుకు ఎవరు వెళ్లలేక పోయారు. కంచెలో చిక్కుకు పోయిన చిరుత తప్పించుకోలేక మధ్యాహ్నం సమయంలో ప్రాణాలు విడిచింది. చిరుతకు నీటి సౌకర్యం అందించలేక, ఉచ్చు నుంచి కాపాడలేక పోవడంతో చిరుత ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు మండిపడుతున్నారు.

## అతి సామాన్య నేత.. సాదాసీదాగా జీవిస్తున్న ఆ మాజీ ఎమ్మెల్యే ఇకలేరు..!



కర్నూలు : జిల్లా ఆలూరు మాజీ శాసనసభ లోక్‌నాథ్ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. హైదారాబాద్ మల్లారెడ్డి ఆసుపత్రిలో బుధవారం(ఏప్రిల్ 16) మధ్యాహ్నం చికిత్సపొందుతూ కన్నుమూశారు. ఆయన భౌతకకాయాన్ని సొంత గ్రామం ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికీ తీసుకొనే వచ్చే పనిలో కుటుంబ సభ్యులు ఉన్నారు. లోక్ నాథ్ మరణవార్త వినిన వెంటనే తన సొంత గ్రామం మొలగవల్లి అలాగే ఆలూరు లో విషాద ఛాయలు అలుముకున్నాయి. లోక్‌నాథ్ మొలగవల్లి గ్రామంలో విద్యను అభ్యసించారు. అప్పట్లోనే ఓల్డ్ ఎమ్మెల్యే వరకు చదువుకున్నారు. ఉన్నత విద్య కోసం ఉమ్మడి మద్రాస్ గవర్నమెంట్‌లోనే బళ్లారికి వెళ్లి చదువుకోవాలని భావించారు. ఆర్థిక ఇబ్బందుల్లో చదువుకు దూరమయ్యాడు. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర రెడ్డి చొరవతో రాజకీయాల లోకి వచ్చిన లోక్‌నాథ్ 1989లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. కోట్ల విజయ భాస్కర రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెసు పార్టీ తరపున ఆలూరు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కొన్ని కారణాల రీత్యా కొన్ని రోజులు పార్టికి దూరంగా ఉన్నారు.. తిరిగి పార్టీ లో ఎదుగుతూ వచ్చారు.మొలగవల్లి గ్రామంలో నాగమ్మ దేవప్ప పెద్ద కుమారుడు లోక్ నాథ్. ఆయన సోదరులు ఐదుగురు ఒక చెల్లి. ఎమ్మెల్యే గా లోక్ నాథ్ గెలిచినప్పటి నుంచి అద్దె ఇంట్లోనే నివాసం. ఆలూరులో సొంత సైకిల్ కానీ, సొంత బైక్ కు కానీ లేని ఎమ్మెల్యే ఎవరంటే ఒకే ఒక లోక్ నాథ్ అనే చెప్పాలి. మృతుడు లోక్ నాథ్ కు భార్య నలుగురు కుమారులు, ఒక కుమార్తె సంతానం. ప్రస్తుతము మొలగవల్లి గ్రామ సర్పంచ్ లోక్ నాథ్ సోదరుడు మోహన్ రావు.గురువారం(ఏప్రిల్ 17) అధికారకంగా మాజీ ఎమ్మెల్యే లోక్‌నాథ్ అంత్యక్రియలు మొలగవల్లి గ్రామంలో జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. నిస్వార్థంగా పనిచేసే మంచి ఎమ్మెల్యే లోక్ నాథ్ ను కోల్పోవడం చాలా బాధకరమని గ్రామస్థులు సన్నిహితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. లోక్‌నాథ్ అంత్యక్రియలకు ప్రముఖులు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# మీ ఇంటి వద్ద ఇలా చేస్తున్నారా.. అయితే నీటి కనెక్షన్ కట్, ట్యాంకర్ బంద్..





హైదరాబాద్: హైదరాబాద్‌లో రానున్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని.. జలమండలి అక్రమ మోటార్ల వినియోగదారులపై చర్యలు చేపట్టింది. బుధవారం జరిగిన తనిఖీల్లో అత్యధికంగా హైదరాబాద్‌లోని ఎస్సార్‌నగర్ డివిజన్‌లో 20 మోటార్లను సీజ్ చేశారు. మొత్తంగా అక్రమంగా నీటిని తోడేస్తున్న వారిపై చర్యల్లో భాగంగా.. 32 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. అంతే కాదు.. వారి ఇంటికి ట్యాంకర్లు బుక్ కాకుండా.. బ్లాక్ లిస్ట్ లో పెట్టేశారు. ఇటువంటి చర్యలు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హైదరాబాద్ నగరం రానున్న రోజుల్లో తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొనే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) అక్రమంగా నీటిని తోడేందుకు వినియోగిస్తున్న మోటార్లపై ఉక్కుపాదం మోపుతోంది. 'మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్' పేరుతో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా బుధవారం ఒక్కరోజే 32 మోటార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 38 మంది వినియోగదారులకు జరిమానా విధించారు.జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి స్వయంగా ఎస్సార్‌నగర్, మధురానగర్ ప్రాంతాల్లో పర్యటించి.. హాస్టళ్లు , వాణిజ్య సముదాయాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో తక్కువ ఒత్తిడి సమస్యలను పరిశీలించారు. మధురానగర్‌లో ఒక వినియోగదారుడు నల్లాకు ఏకంగా రెండు హార్స్‌పవర్ మోటార్‌ను వినియోగిస్తుండగా పట్టుబడ్డాడు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎండీ హెచ్చరించారు.అంతేకాకుండా.. రెండు హెచ్‌పీ మోటార్ వాడుతున్న ఒక హాస్టల్‌కు నెల రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేయడంతో పాటు, జలమండలి ట్యాంకర్ బుకింగ్ కూడా బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. మరో భవనంలో వ్యవసాయ మోటార్ వాడుతూ పట్టుబడగా.. ఆ కనెక్షన్‌ను తొలగించి, నెల రోజుల వరకు ట్యాంకర్ సరఫరాను నిలిపివేయాలని ఎండీ సూచించారు. బుధవారం జరిగిన తనిఖీల్లో అత్యధికంగా ఎస్సార్‌నగర్ డివిజన్‌లో 20 మోటార్లను సీజ్ చేశారు.హైదరాబాద్ నగర ప్రజలు గతంలోనూ తీవ్రమైన నీటి ఎద్దడిని చవిచూశారు. కొన్ని సంవత్సరాల క్రితం జంట జలాశయాలు పూర్తిగా ఎండిపోవడంతో నగరంలో రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోయింది. ప్రజలు బిందెలతో కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి నీటిని తెచ్చుకున్న దుర్భర పరిస్థితులు ఉన్నాయి. ఆ అనుభవాలు నగరవాసుల గుండెల్లో ఇంకా పచ్చిగానే ఉన్నాయి. రానున్నది వేసవి కాలం కావడంతో నీటి వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు స్వార్థపరులు అక్రమ మోటార్ల ద్వారా నీటిని అధికంగా తోడేస్తే.. సాధారణ ప్రజలకు నీరు అందకపోయే ప్రమాదం ఉంది.నీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. మనం వృథాగా నీటిని వదిలేయడం వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. ఇంట్లో చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కూడా మనం ఎంతో నీటిని ఆదా చేయవచ్చు. ఉదాహరణకు.. షేవింగ్ చేసుకునేటప్పుడు లేదా బ్రష్ చేసుకునేటప్పుడు నీటిని వృథా చేయకుండా కుళాయిని మూసివేయడం.. లీకేజీలను వెంటనే రిపేర్ చేయడం, వర్షపు నీటిని నిల్వ చేయడం వంటి చర్యల ద్వారా నీటిని పొదుపు చేయవచ్చు. నీటిని పొదుపు చేయడం అంటే మన భవిష్యత్తును మనం కాపాడుకోవడమే.జలమండలి తీసుకుంటున్న ఈ చర్యలు నీటిని అక్రమంగా తోడేసే వారిని నిరోధించడమే కాకుండా.. నీటిని పొదుపుగా వాడుకోవాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కూడా ఉపయోగపడతాయి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగితే.. రానున్న నీటి సంక్షోభాన్ని మనం సమర్థవంతంగా ఎదుర్కోగలం.

# ఆ జిల్లాలోని మహిళలకు.. ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ..



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, భద్రత కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. తాజాగా కొడంగల్‌లో ఉచిత కుట్టుమిషన్లను మహిళలకు పంపిణీ చేశారు. మొత్తం 104 మందికి ఈ మిషన్లను అందజేశారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు మద్దతు, ఉచిత శిక్షణ కార్యక్రమాలు, బాలికల విద్యా ప్రోత్సాహం వంటి చర్యల ద్వారా మహిళా సాధికారత సాధనకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతి రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు ఆర్థికంగా బలపడాలనే దృఢ సంకల్పంతో అనేక వినూత్న పథకాలను అమలు చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. కొడంగల్ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన 105 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.కొడంగల్ మండల వ్యాప్తంగా 'కడా' కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 70 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందించగా.. దుద్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో "స్ఫూర్తి రూరల్ డెవల ఏమెంట్ సొసైటీ" (ఎస్ఆర్ఎస్) సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకోవడంతో 34 మందికి కుట్టు మిషన్లతోపాటు ప్రశంసా పత్రాలు అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతి రెడ్డి , 'కడా' ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం అనేక రంగాల్లో మద్దతు అందిస్తోంది. వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, చేతివృత్తులు వంటి రంగాలలో మహిళలు తమకంటూ ఒక స్థానం ఏర్పరుచుకునేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోంది. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం, బ్యాంకు రుణాల అనుసంధానం వంటి చర్యల ద్వారా మహిళలు తమ సొంత వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది.అంతేకాకుండా.. మహిళల నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఫ్యాషన్ డిజైనింగ్, కుట్టుపని, హస్తకళలు, కంప్యూటర్ నైపుణ్యాలు వంటి వివిధ రంగాలలో ఉచిత శిక్షణ అందించి.. స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తోంది. శిక్షణ పొందిన మహిళలు కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చి, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది.మహిళల విద్యకు కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. బాలికల విద్యను ప్రోత్సహించడానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంది. ఉన్నత విద్యను అభ్యసించే మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తోంది. తద్వారా మహిళలు అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు పొందగలరు. మహిళల ఆరోగ్యం, భద్రతకు కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. మహిళా ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు , సహాయ కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టింది. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంటేనే రాష్ట్రం నిజమైన అభివృద్ధిని సాధిస్తుందనేది తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

# ఏపీలో మరో హైవే ఈ రూట్‌లోనే.. రూ. 250 కోట్లతో రెండు లైన్లుగా, ఆ జిల్లాకు మహర్దశ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ చేపట్టింది. మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 13.8 కిలోమీటర్ల మేర రోడ్డును 100 అడుగులకు విస్తరించేందుకు రూ.250 కోట్లు కేటాయించారు. అయితే, భూములు కోల్పోతున్న 1,200 మంది నష్టపరిహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాభిప్రాయం మేరకే పనులు చేపడతామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణంపై ఫోకస్ పెట్టింది.. కొన్ని హైవేలను కేంద్రం సహకారంతో.. మరికొన్ని రోడ్లను పీపీపీ విధానంలో విస్తరిస్తోంది. 2024 ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్ర చేసిన నారా లోకేష్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణకు హామీ ఇచ్చారు.. ఇటీవల ఆ హామీని నెరవేర్చారు. ఈ మేరకు గత నెల 31న మంత్రి లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. 13.8 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డును 100 అడుగుల మేర విస్తరించడానికి రూ.250 కోట్లు అవుతుందని అంచనా వ్యయం నిర్ణయించారు. విశాఖ మీదుగా గ్రీన్‌ఫీల్డ్ వే వివరాలివే.అనకాపల్లి నుంచి మనగపాక మీదుగా అచ్యుతాపురం వరకు 13.75 కిలోమీటర్ల మేర =డటీ రోడ్డు ఉంది. ప్రస్తుతం ఈ రోడ్డు 30-35 అడుగుల వెడల్పుతో ఉంది.. దానిని 100 మీటర్లకు విస్తరిస్తున్నారు. అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో ాజ్గులు రావడం వల్ల పరిశ్రమలు, కంపెనీలు పెరిగాయి. అలాగే రాంబిల్లిలో నేవల్ బేస్ కూడా వస్తోంది. అచ్యుతాపురం మండలంలో దాదాపు రెండు వేల ఎకరాల్లో 'బార్క్' నిర్మాణం జరుగుతోంది. దీనితో ఈ రోడ్డులో వాహనాల రద్దీ బాగా పెరిగింది. ప్రస్తుతం ఉన్న రోడ్డు సింగిల్ లేన్ కావడంతో వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది. అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వెళ్లడానికి గంట సమయం పడుతోంది. అందుకే ఈ రోడ్డును విస్తరిస్తున్నారు. విశాఖ మీదుగా మరో హైవే.ఈ రోడ్డు ఇటీవల టెండర్ల ప్రక్రియ పూర్తయింది.. పనుల్ని అధికారులు ప్రారంభించారు.. అయితే అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులకు చిన్న, చిన్న సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ విస్తరణలో అనకాపల్లి, మునగపాక, అచ్యుతాపురం మండలాల్లో స్థలాలు, ఇళ్లు, భూములు కోల్పోయే వారు సుమారు 1,200 మంది ఉంటారని అధికారులు చెబుతున్నారు. నష్టపరిహారం విషయంలో నిర్వాసితులు అభ్యంతరం తెలుపుతున్నారు. ఎవీ=ణూ ద్వారా ఇచ్చే ఞణ= బాండ్లను వారు వద్దంటున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.భూ సేకరణ చట్టం ప్రకారం తమకు నష్టపరిహారాన్ని చెక్కుల రూపంలో ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువకు నాలుగు రెట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్లు పరిహారం ఇవ్వాలంటున్నారు. ఇప్పటికే వారంతా మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్.. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజాభిప్రాయం మేరకే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని చెప్షరు. ఇప్పుడు అధికారులు నిర్వహిస్తున్న సమావేశాల్లో నిర్వాసితులు ఈ విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రజాభిప్రాయం మేరకే నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం విజ్ఞాపనలను స్వీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చెబుతున్నారు. మరి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చూడాలి.

# ఏపీలో విద్యుత్ ఛార్జీలు పెరిగాయా ? ప్రభుత్వం క్లారిటీ ..!



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఛార్జీల పెంపుపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కరెంటు ఛార్జీలతో ప్రస్తుతం బిల్లుల్ని పోల్చి చూపుతూ విద్యుత్ ఛార్జీలు పెరిగాయనే ప్రచారాన్ని తెరపైకి తేస్తున్నారు. పలు చోట్ల ఇందుకు నిదర్శనంగా పెరిగిన విద్యుత్ బిల్లులు దర్శనమిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు చర్చనీయాంశంగా మారింది.రాష్ట్రంలో తమకు ఓటేస్తే కరెంటు ఛార్జీలు పెంచబోమని, పైపెచ్చు తగ్గిస్తామంటూ టీడీపీ అధినేత చంద్రబాబు గత ఎన్నికల్లో ప్రచార సమయంలో చేసిన ప్రకటనను వైసీపీ సోషల్ మీడియాలో తీవ్రంగా ప్రచారం చేస్తోంది. ఇప్పుడు కరెంటు ఛార్జీలు పెరిగాయంటూ వివిధ మీడియాల్లో వస్తున్న వార్తా కథనాలను ఇందుకు జత చేస్తోంది. అలాగే రాష్ట్రంలోనూ పలుసార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయంటూ వైసీపీ ఆందోళనలకు కూడా దిగింది. దీంతో నిజంగానే రాష్ట్రంలో కరెంటు ఛార్జీలు పెరిగాయన్న భావన అందరిలోనూ కలుగుతోంది.దీనిపై ఇవాళ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసీపీ సోషల్ మీడియా వేదికగా చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టేలా స్పష్టమైన ప్రకటన చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఎడాపెడా విద్యుత్ చార్జీలు పెంచేసినట్టు కొందరు చేస్తున్న ఈ ప్రచారం అబద్ధం అని తెలిపింది. కొత్త ప్రభుత్వం వచ్చాక, కరెంటు చార్జీలు పైసా కూడా పెంచలేదని వెల్లడించింది. సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నవన్నీ ఇవన్నీ 2022-24 మధ్య వేసిన చార్జీలే అని తెలిపింది.ప్రస్తుత ప్రభుత్వం ఎడాపెడా విద్యుత్ చార్జీలు పెంచేసినట్టు కొందరు చేస్తున్న ఈ ప్రచారం అబద్ధం. కొత్త ప్రభుత్వం వచ్చాక, కరెంటు చార్జీలు పైసా కూడా పెంచలేదు. ఇవన్నీ 2022-24 మధ్య వేసిన చార్జీలే.2022-23లో ఇంధన సర్దుబాటు చార్జీల పేరిట రూ.6,300 కోట్ల ట్రూ అప్ చార్జీలు విధించారని, అలాగే 2023-24లో మరోసారి ఇంధన సర్దుబాటు చార్జీల కింద రూ.9,200 కోట్ల చార్జీలు విధించారని ప్రభుత్వం తెలిపింది. ఆనాటి చార్జీల భారమే ఇప్పుడు వినియోగదారుల మీద ఉన్నదని పేర్కొంది. అంతేకాని కొత్త ప్రభుత్వం వచ్చాక, కరెంటు చార్జీలు పైసా కూడా పెంచలేదని మరోసారి చెబుతున్నామని తెలిపింది. కాబట్టి ఇలాంటి ఫేక్ ప్రచారాలను నమ్మొద్దని ప్రభుత్వం కోరింది.

# జపాన్ చేరుకున్న సీఎం రేవంత్.. ఎంబసీలో విందు



హైదరాబాద్: వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. బుధవారం టోక్యోలోని 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఇండియా హౌస్‌లో భారత రాయబారి శిబు జార్జ్‌తో సీఎం బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ బృందానికి ఎంబసీలో విందు భోజనం ఏర్పాటు చేశారు. డీఎంకే ఎంపీ కనిమొళి, కాంగ్రెస్ ఎంపీ కే రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి నెపోలియన్, పలువురు అధికారులు ఈ విందులో పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏప్రిల్ 22 వరకు జపాన్ పర్యటనలో ఉండనున్నారు. టోక్యో, ఒసాకా, హిరోషిమా, మౌంట్ ఫుజి ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి బృందం పర్యటించనుంది. ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా జపాన్‌లోని ప్రముఖ కంపెనీలు, పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహిస్తారు. తెలంగాణలో పెట్టుబడులు, సాంకేతిక సహకారంపై చర్చలు జరపనున్నారు.ఏప్రిల్ 17న ఉదయం సోనీ గ్రూప్, జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్‌తో సమావేశమవుతారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు. ఏప్రిల్ 18న టోక్యోలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. ఆ తర్వాత టోక్యో వవర్నర్‌తో భేటీ అవుతారు. టయోటా, ఐసిన్, ఎన్టీట సీఈవోలతో చర్చలు జరుపుతారు. అనంతరం సుమిదా రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు.ఏప్రిల్ 19న మౌంట్ ఫుజి, అరకురయామా పార్క్‌లను సందర్శించి, ఓసాకాకా బయల్దేరుతారు. ఏప్రిల్ 20న కిటాక్యూ మేయర్‌తో సమావేశమవుతారు. ఎకో టౌన్ ప్రాజెక్టుపై చర్చలు జరుపుతారు. మురసాకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్మెంట్ మ్యూజియంను సందర్శిస్తారు. ఏప్రిల్ 21న ఓసాకా వరల్డ్ ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఆ తర్వాత ఓసాకా రివర ఫ్రంట్ ను సందర్శిస్తారు. ఏప్రిల్ 22న వైస్ గవర్నర్, అసెంబ్లీ ఛైర్మన్‌తో భేటీ అవుతారు.కాగా, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయల్దేరి గురువారం జపాన్ చేరుకుంతారు. జపాన్ పర్యటన అనంతరం కాన్సాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుంచి బయల్దేరి ఏప్రిల్ 23న ఉదయం సీఎ బృందం హైదరాబాద్ చేరుకుంటుంది.

# ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌కు డేట్ ఫిక్స్ - లోకేష్ ప్రకటన..!



అమరావతి: ఏపీలో నిరుద్యోగులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై క్లారిటీ వచ్చేసింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కొంతకాలంగా ఊరిస్తూ వస్తున్న ఏపీ ప్రభుత్వం ఇవాళ కీలక ప్రకటన చేసింది. వచ్చే విద్యాసంవత్సరంలోపు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపాధ్యాయ ఖాళీల్ని భర్తీ చేయాలని టార్గెట్ పెట్టుకున్న విద్యామంత్రి నారా లోకేష్ ఇవాళ ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై కీలక ప్రకటన చేశారు.ఏపీలో 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను ఐదు రోజుల్లో విడుదల చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇవాళ కీలక ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఆర్డినెన్స్ విడుదల తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నట్లు లోకేష్ తెలిపారు. దీంతో మెగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఐదు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల కాగానే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది.వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో ఊరించి చివరకు ఎన్నికలకు ముందు 6 వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చింది. హడావిడిగా టెట్ నిర్వహించి వెంటనే డీఎస్సీ నిర్వహణకు సిద్ధమైపోయింది. దీంతో అభ్యర్థులు సాంకేతిక కారణాలు చూపుతూ హైకోర్టును ఆశ్రయించారు. అదే సమయంలో ఎన్నికల కోడ్ కూడా ఉండటంతో డీఎస్సీపై ముందుకెళ్లేందుకు ఈసీ అంగీకరించలేదు. చివరికి డీఎస్సీ పరీక్ష నిర్వహిం చకుండానే వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయింది.ఎన్నికల సమయంలో మెగా డీఎస్సీ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నోటిఫికేషన్ విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే 9 నెలలుగా నోటిఫికేషన్ మాత్రం విడుదల కాలేదు. దీనికి కారణం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. ఈ తీర్పును రాష్ట్రంలో అమలు చ్తేయకుండా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వొద్దంటూ గతంలో మందకృష్ణ మాదిగ సీఎం చంద్రబాబును కోరారు. దీంతో నోటిఫికేషన్ చివరి నిమిషంలో వాయిదా పడింది.ఈ నేపథ్యంలో అభ్యర్థుల్లో ఆందోళన కూడా పెరుగుతోంది. అయితే వచ్చే విద్య సంవత్సరం ప్రారంభం కల్లా డీఎస్సీ పరీక్ష పూర్తి చేసి ఉపాధ్యాయుల్ని స్కూళ్లలోకి అందుబాటులోకి తేవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇవ్వడంతో నోటిఫికేషన్ విడుదలకు అధికారులు రంగం సిద్దం చేస్తున్నారు.

# గుట్టు రట్టు చేసిన సాయిరెడ్డి - మిథున్ రెడ్డికి ఉచ్చు, కీలక పరిణామాలు..!



అమరావతి: ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ పాలన సమయంలో లిక్కర్ స్కాం జరిగిందని కూటమి నేతలు విచారణకు ఆదేశించారు. దాదాపు పది నెలల కాలంగా విచారణ సాగుతోంది. ఇప్పుడు వైసీపీ ముఖ్యుల చుట్టూ ఈ కేసు తిరుగుతోంది. మాజీ ఎంపీ సాయిరెడ్డి ఈ కేసులో విచారణకు హాజరు కానున్నారు. కాగా, ఈ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అటు కసిరెడ్డి కోసం మరో సారి నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. హైదరాబాద్ లో సోదాలు చేసినట్లు తెలుస్తోంది. కీలక ఆధారాలు లభ్యం అయ్యాయ ని చెబుతున్న వేళ.. సాయిరెడ్డి - మిథున్ విచారణ ఉత్కంఠ పెంచుతోంది.

**మిథున్ రెడ్డికి నోటీసులు**

మద్యం స్కామ్‌లో సిట్ స్పీడు పెంచింది. ఇప్పటికే వైసీపీలో కీలకంగా వ్యవహరించిన మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డిని ఈ నెల 18న విచారణకు రావాలని నోటీసులు ఇచ్చింది. కాగా, సాయిరెడ్డి ఈ రోజు (గురువారం) విచారణకు హాజరు కానున్నారు. ఇదే సమయంలో మూడు సార్లు నోటీసులు జారీ చేసినా కసిరెడ్డి స్పందించ లేదు. దీంతో, ఆయన తండ్రికి సిట్ నోటీసులు ఇచ్చింది. ఇక.. కసిరెడ్డి ని ఈ నెల 19న విచారణ కు హాజరవ్వాలంటూ సిట్ మరో సారి తాఖీదులు జారీ చేసింది. కాగా, ఇప్పుడు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. రేపు (శుక్రవారం) సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సిందిగా ఆయనను ఆదేశించినట్లు సమాచారం.

**వారితో కలిపి విచారణ**

ఇదే సమయానికి మద్యం ఉత్పత్తిదారులు, వ్యాపారులను కూడా విచారణకు పిలిచినట్లు తెలుస్తోంది. వీరిని మిథున్ రెడ్డితో కలిపి ప్రశ్నించి... కీలక వివరాలు రాబట్టాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే... మిథున్ విచారణకు హాజరవు తారా, లేదా అనే అంశంపై ఉత్కంఠ నెల కొంది. ఆయనకు అరెస్టు నుంచి సుప్రీంకోర్టు రక్షణ కల్పించిన ప్పటికీ... విచారణకు సహకరించా లని స్పష్టం చేసింది. మరో వైపు రాజ్ కసిరెడ్డికి 'సిట్' మరో నోటీసు జారీ చేసింది. ఒకవైపు ఆయన కోసం విస్తృతంగా గాలిస్తూనే... తాజాగా ఈ నెల 19న విచారణకు రావాలంటూ నోటీసు జారీ చేసింది. ఇప్పటికే మూడుసార్లు సిట్ విచారణకు డుమ్మా కొట్టిన రాజ్ కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయం, బంధువుల ఇళ్లు, భార్య పేరుతో పెట్టుబడులు పెట్టిన ఆసుపత్రిలో రెండు రోజులపాటు హైదరాబాద్‌లో సిట్ సిబ్బంది సోదాలు జరిపారు. ఆ సమయంలో హైదరాబాద్‌లోనే ఉన్న రాజ్ కసిరెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డిని కూడా ప్రశ్నించారు. మద్యం స్కామ్‌తో ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేతల విచారణ వేళ అవరమైన సమాచారం రాబట్టే ప్రయత్నాలు సిట్ చేస్తోంది.

**సాయిరెడ్డి గుట్టు రట్టు**

ఈ సమయంలో మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి ఈ రోజు సిట్ ముందు విచారణకు హాజరు కానున్నారు. ఇప్పటికే మద్యం కేసులో కర్త, కర్మ, క్రియ మొత్తం కసిరెడ్డి అంటూ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. మద్యం కేసులో విచారణకు వస్తే తనకు తెలిసిన సమాచారం ఇస్తానని గతంలోనే సాయిరెడ్డి స్పష్టం చేసారు. ఇప్పుడు సాయిరెడ్డి వైసీపీకి దూరమయ్యారు. బీజేపీ కి దగ్గర అవుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ సమయంలో సాయిరెడ్డి సిట్ ముందుకు వస్తే ఎలాంటి వివరాలు వెల్లడిస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది. కసిరెడ్డి విచారణకు రాకపోతే.. సిట్ అధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు.. కసిరెడ్డి పాత్ర ఏంటి అనేది స్పష్టత రావాల్సి ఉంది. వైసీపీ ముఖ్య నేతలకు ఉచ్చు బిగిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. దీంతో, ఈ రెండు రోజుల్లో మద్యం కేసులో చోటు చేసుకునే పరిణామాల పైన రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఏపీలో మరో 30 నామినేటెడ్ పదవులను ప్రకటించిన కూటమి ప్రభుత్వం..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మరోసారి నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటికే పలు మార్కెట్ కమిటీలకు ఛైర్మన్‌లను నియమించిన ప్రభుత్వం తాజాగా మరో 30 మార్కెట్ కమిటీలకు నూతన ఛైర్మన్లను నియమించింది. వీరిలో 25 మంది టీడీపీ నేతలు, 4 మంది జనసేన నాయకులు, ఒకరు బీజేపీకి చెందిన వారు ఉన్నారు. ఈ నియామకాలను ప్రజాభిప్రాయం ఆధారంగా చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

నూతనంగా నియమితులైన 30 మార్కెట్ కమిటీ ఛైర్మన్లు...

1. బండి రామాసురరెడ్డి - పులివెందుల - సింహాద్రిపురం
2. బచ్చు శేఖర్ - కాకినాడ నగరం - కాకినాడ
3. బొల్లా వెంకటరావు - ఉండి - ఆకివీడు
4. బొందలపాటి అమరేశ్వరి - ప్రత్తిపాడు (గుంటూరు) - ప్రత్తిపాడు
5. బుద్ధ మణిచంద్ర ప్రకాష్ - ఇచ్ఛాపురం - ఇచ్ఛాపురం
6. చేకూరి సుబ్బారావు - యర్రగొండపాలెం (ఎస్సీ) - వై. పాలెం
7. చిట్టూరి శ్రీనివాస్ - గన్నవరం (ఎస్సీ) - అంబాజీపేట
8.దాసం ప్రసాద్ - తణుకు - అత్తిలి
9. కె. సుధాకరయ్య - చంద్రగిరి - పాకాల
10. కరణం శ్రీనివాసులు నాయుడు - పుంగనూరు - సోమాల
11. కర్రియావుల భాస్కర్ నాయుడు - పూతలపట్టు (ఎస్సీ) - బంగారుపాలెం
12. కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి - బనగానపల్లె - బనగానపల్లి
13. కోగంటి వెంకటసత్యనారాయణ - నందిగామ (ఎస్సీ) - కంచికచెర్ల
14. కొల్లూరి వెంకటేశ్వరరావు - అవనిగడ్డ - అవనిగడ్డ (టీడీపీ)
15. కొండా ప్రవీణ్ కుమార్ - పెనమలూరు - ఉయ్యూరు
16. మచ్చల మంగతల్లి - పాడేరు (ఎస్టీ) - పాడేరు
17. మార్ని వాసుదేవ్ - రాజమండ్రి రూరల్ - రాజమండ్రి
18. నాదెళ్ల శ్రీరామ్ చౌదరి - కొవ్వూరు (ఎస్సీ) - కొవ్వూరు
19. నర్రా వాసు - మైలవరం - విజయవాడ
20. ఒడుగు తులసీరావు - పెడన - మల్లేశ్వరం (హెచ్‌క్యూ) బంటుమిల్లి
21. పగడాల వరలక్ష్మి - రైల్వే కోడూరు - కోడూరు
22. పచ్చికూర రాము - అనకాపల్లి - అనకాపల్లి
23. పొనకళ్ల నవ్యశ్రీ - మైలవరం - మైలవరం
24. పుప్పాల అప్పలరాజు - మాడుగుల - మాడుగుల
25. ఎస్జీఎన్ వెంకట దుర్గా ప్రసాద్ (కుంచె నాని) - మచిలీపట్నం - మచిలీపట్నం
26. ఎస్. గౌష్ బాషా - చంద్రగిరి - చంద్రగిరి
27. శేషపు శేషగిరి - ఉంగుటూరు - భీమడోలు
28. సింగంరెడ్డి నాగేశ్వర రెడ్డి - జమ్మలమడుగు - జమ్మలమడుగు
29. సయ్యద్ ఇమామ్ సాహెబ్ - మార్కాపురం - పొదిలి
30. తురక వీరాస్వామి - గురజాల - పిడుగురాళ్ల

ప్రస్తుతం రాష్ట్రంలో 218 మార్కెట్ కమిటీలు ఉండగా, ఇప్పటికే మూడు విడతల్లో 115 కమిటీలకు నామినేటెడ్ పదవులు భర్తీ చేశారు. ఇంకా 103 కమిటీలు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన 103 మార్కెట్ కమిటీలకు త్వరలో పాలక మండళ్లను నియమించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# CBI Searches AAP Leader Durgesh Pathak's Residence Amid Foreign Funding Probe

The Central Bureau of Investigation (CBI) conducted a raid at the home of Durgesh Pathak, a former Aam Aadmi Party (AAP) MLA, on Thursday, a development that has sparked political controversy. A complaint has been filed against him in connection with the action, which is connected to alleged violations of the Foreign Contribution Regulation Act (FCRA).According to CBI sources, Pathak, who is currently the AAP's co-incharge for Gujarat, is accused of irregularities involving foreign donations. Although the specifics of the alleged infractions have not been made public, the action has already provoked political criticism.AAP MP Sanjay Singh responded to the raid on social media, condemning the action and charging the national government, led by the BJP, with abusing investigative agencies for political ends. On X (previously Twitter), Singh commented, "BJP's dirty game starts again." "The CBI has arrived at Gujarat's co-incharge @ipathak25's residence. The Modi administration has made every effort to dismantle the Aam Aadmi Party, but it has failed. Gujarat's BJP situation is precarious. CBI was dispatched to threaten @ipathak25 as soon as he was named co-incharge.Tension has increased as a result of the raid's timing, which came just after Pathak was appointed to a crucial party position in Gujarat. AAP leaders have described it as a politically motivated attempt to impede their operations in the state. The CBI has not yet released any formal announcements regarding the raid's results.

# No Power Can Separate Pakistan From Kashmir: Pak Army Chief General Asim Munir



Pakistan Army Chief General Asim Munir has once again raked up the Kashmir issue by claiming that no power in the world can separate the disputed territory from his country. Addressing a gathering, Munir boasted that people should not forget that they belong to a "superior ideology and culture" while defending the two-nation theory, which led to the partition of India and Pakistan in 1947.He said: "You should definitely tell Pakistan's story to your children. Our forefathers thought that we are different from the Hindus in every aspect of life. Our religions, our customs, traditions, thoughts and ambitions are different. That was the foundation of the two-nation theory that was laid."The Pakistan Army Chief claimed that India and Pakistan are two nations. He added: "We are not one nation. That is why our forefathers struggled to create this country. Our forefathers and we have sacrificed a lot for the creation of this country. We know how to defend it. My dear brothers, sisters, daughters and sons, please don't forget this story of Pakistan. Don't forget to narrate this story to your next generation so that their bond with Pakistan never weake ns."Talking about the impact of terrorism in Pakistan, he said, "Do you think terrorists can take away the destiny of the country? The 1.3 million-strong Indian Army, with all its wherewithal, if they cannot intimidate us, do you think these terrorists can subdue the armed forces of Pakistan?"He also sent a warning to the terror elements in Balochistan, where a train hijacked passenger train travelling from Quetta to Peshawar last month, the Pakistan Army will defeat all such forces soon.Munir added: "Balochistan is Pakistan's pride, you will just take it away so easily? You won't be able to take it in 10 generations. Inshallah, we will defeat these terrorists very soon. Pakistan will not fall." Speaking about Kashmir, General Munir said, "Our stance is absolutely clear, it was our jugular vein, it will be our jugular vein, we will not forget it. We will not leave our Kashmiri brothers in their heroic struggle."However, India is yet to respond to the Kashmir row. Time and again, New Delhi has said that Kashmir is an integral part of India.The relations between the two countries has nosdived since the BJP government abrogated the Article 370 in 2019.

# Mamata Slams Modi For Double Standards On Muslim Hospitality, Urges INDIA Bloc Unity



Regarding the Waqf Amendment Act, West Bengal Chief Minister Mamata Banerjee sharply criticized Prime Minister Narendra Modi and the Bharatiya Janata Party (BJP). She said that the ruling party was "against Muslims" while Muslim-majority countries were welcoming her.Speaking to a group of Muslim clerics, Banerjee drew attention to what she saw as a contradiction in the BJP's position. In reference to the Prime Minister's trips to West Asian nations, she said, "You are against Muslims in India, but when you go to Saudi Arabia or Dubai, whose hospitality do you take?" According to Banerjee, the BJP's foreign policy was inconsistent with its domestic rhetoric.Banerjee called on the opposition INDIA group to "stay united and fight together" in their resistance to the Waqf Amendment Act. She emphasized that the issue would affect others in the future and was not limited to the Muslim community. It's against you today. It might be against someone else tomorrow. She cautioned, "Now they want to bring the Uniform Civil Code (UCC)."Banerjee's remarks followed recent violence in West Bengal's Murshidabad during a Muslim community demonstration against the Waqf Amendment Act. On April 11, the demonstrations descended into violence, killing a father and son and injuring numerous others. One more person was killed as police opened fire to bring the situation under control.A Special Investigation Team (SIT) has been established by the West Bengal Police in response to the violence to look into the happenings. Senior officers from a variety of units, including as the Counter Insurgency Force (CIF) and the Criminal Investigation Department (CID), will be part of the SIT in order to look into what caused the disturbance and make sure the victims receive justice.

# Are Indian Students Going To US At Fault? What's The Media Narrative?



For a long time now, the international studies culture has been aggravating in the Indian community. This is getting bigger and better by the day but things are looking shady now as Trump has started to tighten the regulations on student life culture.Many Indian students go to America to study and build a better future. But some make mistakes like drunk driving, fighting with roommates, loud parties, using drugs, or breaking traffic rules are bound to happen. In the U.S., these actions can lead to visa cancellation and even deportation in the current day market.A few students did these things and lost their visas and this has become a topic of conversation. But instead of understanding the real reasons, some Indian media and social media are blaming the U.S. government, creating panic among parents which is not right.Every country has rules. If we break them, we must face the consequences for the same. Just like Sundar Pichai and Satya Nadella followed the law and made India proud, today's students must also act responsibly. Only then will their journey to the U.S. have real meaning.Media should spread awareness, not fear, it must be primarily understood. They should explain what really happened, not show only shocking headlines just for the sake of views. Students must remember their goals - to study and succeed.If they follow the rules and behave responsibly, they will earn respect and keep their visa. Let's not blame others for our mistakes. Let's act wisely and make our families and country proud. This must be the main narrative that must be carried by the media.

# AI Penetration: India In Surprisingly Good Position!




The larger section of the Indian population is still in the rural pockets of the country and is away from the digital revolution that is happening. The rate of change towards digital revolution is picking up the momentum, it is a fact that the rural population is still at large.In this context, the latest report published by the prestigious Stanford University regarding the penetration of artificial intelligence, India stands in a surprisingly good position.According to the indexing that was done by the Stanford University, the penetration reading of artificial intelligence in the United States is at 2.6, while India is narrowly behind with 2.5 points.India has emerged as a global leader in AI skill development, yet it faces significant challenges in retaining its talent and meeting the growing demandAccording to the Stanford AI Index 2024, India leads the world in AI skill penetration, with its workforce being 2.8 times more skilled in AI-related competencies than the global average. Notably, India also tops the charts in AI skillAccording to the Stanford AI Index 2024, India leads globally in AI skill penetration, with its workforce being 2.8 times more skilled in AI-related competencies than the global average. The country also ranks highest in AI skill penetration among women, ahead of nations like the U.S. and Israel.The report highlights a gap between the country's AI capabilities and its capacity to harness them effectively for national growth. To bridge this gap, India needs to invest in local opportunities, research facilities, and industry collaboration to encourage homegrown talent to stay and contribute to the country's rapidly evolving AI ecosystem.

# Controversial HCU 400 Acres To Undergo Reforestation?



There was a lot of debate and discussion about the highly controversial deforestation drive that happened at the 400 acres of land that belongs to the Hyderabad Central University. After the deforestation drive that was commissioned by the Telangana government, there was a huge political protest.The matter reached the Supreme Court as a petition was filed to look into the issue. Primarily, the Supreme Court had instructed the authorities not to indulge in any deforestation activities till further notice.Now going by the latest social media statement issued by KTR, the Supreme Court has delivered a new judgement on this case and here is what he had to say about the same.The Supreme Court ordering the restoration of the forest in Kancha Gachibowli, and instructing the Telangana Govt that its Chief Wildlife Warden should ensure safety of all wildlife in the area is a huge win for all those who care for the environment, and its protection in Hyderabad and rest of TelanganaThe BRS wholeheartedly welcomes the Hon'ble SC orders, and hopes that at least now wisdom will dawn on Chief Minister Revanth Reddy and the Congress Govt in Telangana that it cannot get away with environmental murderWe thank the Hon'ble Supreme Court and hope that the Revanth Reddy Govt will not continue to make a fool of itselfI also wholeheartedly thank everyone who stood up for the voiceless tress, and wildlife in Kancha Gachibowli, particularly the students and faculty of the University of Hyderabad for their tireless hard work to protect 400 acres of forest in the city, KTR tweeted.

# Pawan Kalyan Ill Again, But Still Came!




The deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan had been struggling with multiple medical conditions in the recent past. He has been taking ill and struggling with fever multiple times in recent months, and this trend is still continuing to this day.Even yesterday, Pawan Kalyan was on his way to the Andhra Pradesh Secretariat at the capacity of the deputy chief minister, but he could not attend the meeting due to his health condition. After struggling from high fever and uncomfortable medical condition, Pavan Kalyan returned from the Secretariat without attending the meeting yesterday.However, despite the odd medical condition that he is suffering from, Kalyan found the strength and desire to make himself present at the crucial 16th finance commission meeting today.The more interesting thing that is to be observed in the presence of Pawan Kalyan at the meeting today is the fact that he arrived to the meeting with a saline drip to his hand.The picture of the deputy chief minister, taking part in the meeting with a saline drip to his hand is now going by on social media and people are speculating about what is primarily wrong with Kalyan's health, so frequently and also about his dedication towards adminis tration.Meanwhile, Kalyan is also scheduled to start shooting for his upcoming film, Hari Hara Veera Mallu. But considering the current situation, it might be hard to get him involved with film shoots now.

# One Wrong Answer: US Visa Is Gone Case!

The United States immigration policies have been largely constrained under the administration of Donald Trump, who is going particularly hard against the immigration culture. Let alone student and work visa issuance policies is going hard against even tourism visas, which has become a new headache.A new article from a reputed national media house describes the case of an Indian man whose U.S. tourist visa was denied after he honestly told the visa officer that he was planning to visit his girlfriend in Florida. The visa officer ended up rejecting the application based on this one single answer, it seems.Despite having no previous international travel history and claim-



ing he was only visiting for tourism, he was issued a 214(b) refusal. This typically means the applicant failed to prove strong enough ties to their home country, raising concerns that they may not return after their visit.The incident sparked debate on Reddit, with many Indians discussing how being too honest in a visa interview can backfire. While honesty is important, visa officers are trained to assess risk based on specific factors such as travel history, financial stability, and personal or professional ties to the home country.It is primarily being established that citing a romantic relationship in the U.S. without demonstrating solid reasons to return to India can create the impression of a possible intent to overstay.Experts advise applicants to be truthful but also answer only what is asked, and avoid volunteering extra information unless necessary. Showing strong connections to India through a job, family, or property can improve the chances of visa approval, it is being established.

# Telugu Student Killed in Texas Hit-and-Run



A tragic event unfolded in Denton, Texas, where a Telugu student, Deepthi Vangavolu, lost her life in a devastating accident. This incident occurred while Deepthi and her companion were on their way home by foot. On April 12th, at 2.12 AM, they were struck by an unidentified vehicle in a hit-and-run. Despite the efforts of healthcare professionals, Deepthi succumbed to a severe head injury. The other individual involved suffered serious injuries as well. Local law enforcement has launched an investigation to identify and locate the driver responsible for this heartbreaking incident.Deepthi Vangavolu was in the midst of pursuing her master's degree in Computer and Information Science at the University of North Texas. She had previously completed her B Tech from Narasaropeta Engineering College in March 2023. Her untimely demise has left the community and her family in mourning. This incident not only highlights the dangers of hit-and-run accidents but also the loss of a promising student whose future was abruptly cut short.Authorities are diligently working to piece together the events that led to this tragic accident. The goal is to bring the responsible party to justice and provide some solace to the bereaved family and friends of Deepthi. The loss of such a young and vibrant life is a stark reminder of the fragility of life and the importance of road safety.

# Elon Musk's Team Eyes 'Gold Card' Visa Market

Donald Trump's dream project, the Gold Card, is set to hit the markets within a week or ten days. Commerce Secretary Howard Lutnick announced this development, highlighting the project's readiness for sales. This initiative is part of Trump's broader vision, unveiled shortly after his second term inauguration, offering a unique pathway to American citizenship for affluent immigrants. The Gold Card serves as the cornerstone of this exclusive program.Elon Musk, the head of the Department of Government Efficiency, is playing a pivotal role in the Gold Card's development. Engineers from Musk's team are crafting the application process, ensuring a seamless experience for potential buyers. This project aims to cater specifically to wealthy immigrants, offering them a streamlined route to U.S. citizenship, bypassing standard visa applications.The New York Times reported that the Gold Card project is under the leadership of Marco Ellege and Edward Coristine. These officials have been in discussions with various agencies, focusing on visa and immigration policies to devise an appropriate strategy for the Gold Card. Their efforts are directed




towards creating a system that simplifies the immigration process for high-net-worth individuals.In a significant boost to the project, Howard Lutnick revealed that on a single day, 1,000 Gold Cards were sold, generating $5 billion. This impressive feat demonstrates the high demand for the card, which is expected to be accessible to 37 million people worldwide. However, no financial details were disclosed regarding these transactions.The Gold Card is designed to supplement the existing EB-5 visa program, which has brought in nearly $4 billion in revenue for the U.S. last year. Despite its success, the EB-5 program has been criticized for fraud and abuse. The Gold Card aims to address these issues by providing a lawful means for investors to gain U.S. citizenship and permanent residency.A sample of the Gold Card, showcased by Trump, features his portrait along with iconic American symbols like the Statue of Liberty and the Bald Eagle. This card not only symbolizes a direct path to American citizenship for the wealthy but also embodies the nation's welcoming spirit towards those who can contribute significantly to its economy.The integration of the Gold Card into the EB-5 visa program reflects an effort to enhance the efficiency and integrity of the U.S. immigration system. By offering a legitimate alternative to traditional routes, the project seeks to attract investment while curbing illegal practices associated with immigration.This initiative marks a significant shift in U.S. immigration policy, aiming to balance economic benefits with the need to maintain legal and ethical standards. As the Gold Card prepares for its market debut, it represents a new era of opportunities for wealthy individuals seeking to make the United States their home.










# గంభీర్ టీమ్‌లో కీలక మార్పు.. తెలుగోడిపై వేటు!



ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీమిండియా కోచింగ్ స్టాఫ్‌లో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్టాఫ్‌లో భాగమైన అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్, తెలుగు తేజం టీ దిలీప్‌లపై వేటు వేసేందుకు బీసీసీఐ సిద్దమైనట్లు తెలుస్తోంది. కోచ్‌ల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలోనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓ జాతీయ దినపత్రిక పేర్కొంది.ఇప్పటికే జట్టులో బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ఉండటతో అభిషేక్ నాయర్ అవసరం జట్టుకు లేదనే భావనలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా దారుణంగా విఫలమైంది. ముఖ్యంగా బ్యాటింగ్ వైఫల్య జట్టు పతనాన్ని శాసించింది. ఈ సిరీస్‌ను భారత్ 1-3తో కోల్పోవడంతో.. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ చేజారింది.ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించిన అభిషేక్ నాయర్‌కు ఉద్వాసన పలకాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ స్థానంలో మరో అసిస్టెంట్ కోచ్ ర్యాన్ డస్కటే బాధ్యతలు చేపడుతాడని ప్రచారం జరుగుతోంది. అయితే కోచ్‌ల మార్పు విషయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.2024 టీ20 ప్రపంచకప్ విజయంతో రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగియగా.. గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. సపోర్ట్ స్టాఫ్ విషయంలో గంభీర్‌కు బీసీసీఐ పూర్తి స్వేచ్ఛను ఇచ్చినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అందుకు తగ్గట్లుగానే గంభీర్.. కేకేఆర్ జట్టుకు తనతో కలిసి పనిచేసిన అభిషేక్ నాయర్, ర్యాన్ డస్కటే, మోర్నీ మోర్కెల్‌లను సపోర్ట్ స్టాఫ్‌లోకి తీసుకున్నాడు. ఫీల్డింగ్ కోచ్‌గా టీ దిలీప్‌ను కొనసాగించాడు.గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. శ్రీలంక గడ్డపై వన్డే సిరీస్‌ను కోల్పోయింది. ఆసీస్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. కానీ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. ఈ విజయంతో గంభీర్‌కు ఉపశమనం లభించింది. అయినా కోచింగ్ స్టాఫ్ సంఖ్య ఎక్కువగా ఉందని, ఈ సంఖ్యను కుదించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. టీ దిలీప్ పర్యవేక్షణలో టీమిండియా ఫీల్డింగ్ చాలా మెరుగైంది. అయినా అతన్ని ఎందుకు తప్పిస్తున్నారో అర్థం కావడం లేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌తో టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది.

# సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ రికార్డు

ఐపీఎల్ 18వ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు అద్భుతాలు చేస్తోంది. అయితే గత రెండు మ్యాచ్‌లు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు చాలా కష్టంగా మారాయి. ఈ సీజన్ లో అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. దీని తర్వాత రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన మ్యాచ్ టై అయింది. సూపర్ ఓవర్‌లో ఢిల్లీ గెలిచినప్పటికీ ముంబై, రాజస్థాన్ జట్లతో పోటీ అంత సులభం కాదని స్పష్టమైంది.ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సూపర్ ఓవర్ లో అద్భుత విజయాన్ని సాధించడంతో పాటు కీలక రికార్డును కూడా తన పేరు మీద నమోదు చేసుకుంది. ఐపీఎల్‌లో ఇప్పటివరకు ఢిల్లీ క్యాపిటల్స్ మొత్తం 5సార్లు సూపర్ ఓవర్‌కు చేరుకుంది. అందులో ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు సార్లు గెలిచింది. ఢిల్లీ ఇప్పుడు ఐపీఎల్ లో అత్యధిక సూపర్ ఓవర్లు గెలిచిన జట్టుగా అవతరించింది. ఈ విషయంలో పంజాబ్ కింగ్స్ జట్టును ఢిల్లీ అధిగమించింది. పంజాబ్ కింగ్స్ జట్టు మూడు సార్లు సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది.ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే.. టాస్ ఓడిపోయిన తర్వాత ఆతిథ్య జట్టును ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. సొంత మైదానంలో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆరంభం నిరాశపరిచింది. ముంబై ఇండియన్స్‌పై అద్భుతంగా ఆడిన కరుణ్ నాయర్ దురదృష్టవశాత్తు రనౌట్ అయ్యాడు. జాక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ మరోసారి తన బ్యాటింగ్ లో రాణించలేకపోయాడు. అయితే కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్ బలమైన బ్యాటింగ్ కారణంగా ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 188 పరుగులు చేయగలిగింది.అనంతరం లక్ష్య ఛేదనలో రాజస్థాన్ జట్టు గొప్ప ఆరంభం లభించింది. అయితే కెప్టెన్ సంజు శాంసన్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు. ఆ తర్వాత యశస్వీ జైస్వాల్ జట్టు తరఫున హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. తొలి అర్ధభాగం వరకు రాజస్థాన్ జట్టు మ్యాచ్ పై పూర్తి నియంత్రణ సాధించింది. కానీ ఆ తర్వాత ఢిల్లీ బౌలర్లు పుంజుకుని మ్.మ్యాచ్ ను టై చేశారు. దీని తర్వాత సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 11 పరుగులు చేసింది. అనంతరం సూపర్ ఓవర్ లక్ష్యఛేదనలో ఢిల్లీ 4 బంతుల్లో 13 పరుగులు చేసి మ్యాచ్ గెలిచింది.

# తారక్ 'డ్రాగన్'.. అసలేం జరుగుతోంది?

ప్రస్తుతం టాలీవుడ్‌లో హైప్ ఎక్కువగా ఉన్న ప్రాజెక్ట్‌లలో ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్ టాప్‌లో ఉంటుంది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో ఇది ఒకటి. అలాగే ప్రశాంత్ నీల్ కేజీఎఫ్, సలార్ లాంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ఎన్టీఆర్‌తో చేస్తున్న ఫస్ట్ డైరెక్షన్ కావడంతో అంచనాలు ఊహించని స్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాకు సంబంధించి రెగ్యులర్ షూట్ ఇప్పటికే మొదలైన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇంటెన్స్ అప్‌డేట్ బయటకు వచ్చింది.ఈ సినిమా టైటిల్ 'డ్రాగన్' అని పరిశ్రమలో బలంగా వినిపిస్తోంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హీరోయిన్‌గా కన్నడ బ్యూటీ రుక్మిణి ఎంపికైనట్లు సమాచారం. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే.. ప్రశాంత్ నీల్ తన కేజీఎఫ్, సలార్ సినిమాలకు పనిచేసిన మేజర్ టెక్నీషియన్స్‌ను ఈ సినిమాకూ కొనసాగిస్తున్నారు. వీటన్నింటి మీదే సినిమా స్కేలు ఎలా ఉంటుందో అర్థమవుతోంది.మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పాన్ ఇండియా లెవెల్‌లో దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇక లేటెస్ట్ సమాచారం ప్రకారం ఈ నెల 22న ఎన్టీఆర్ షూట్‌కి జాయిన్ కాబోతున్నారు. హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ ప్లాన్ చేశారు. ఏకధాటిగా మూడు వారాల పాటు కొనసాగనున్న ఈ షెడ్యూల్ మే 15న పూర్తవుతుంది. ఇందులో అత్యంత కీలకమైన యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించబోతున్నారు.ఈ యాక్షన్ ఎపిసోడ్ మొత్తం సినిమాలో హైలైట్ కానుందట. ఎంతో గట్టి ప్రిపరేషన్ తర్వాతే దీనిని తెరకెక్కించేందుకు ప్లాన్ చేసారని సమాచారం. ఎన్టీఆర్ ఈ పాత్ర కోసం బాడీ లాంగ్వేజ్‌తో పాటు బరువు కూడా తగ్గించినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటుగా ఎన్టీఆర్ ప్రస్తుతం మరో హై బడ్జెట్ మూవీ వార్ 2లో కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే.హృతిక్ రోషన్‌తో కలిసి బాలీవుడ్ యాక్షన్ యూనివర్స్‌లో అడుగుపెడుతున్న ఎన్టీఆర్, ఆ సినిమా షూటింగ్ కూడా కంప్లీట్ చేసుకుంటున్నాడు. ఆగస్టు 14న ఆ సినిమా విడుదల కానుంది. అలాగే 'డ్రాగన్' సినిమాను సంక్రాంతి 2026కి ప్లాన్ చేసినా, ప్లాన్ వర్కౌట్ కావడం లేదు. దీంతో వేసవికి వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా, ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ కాంబో అంటే అంచనాలు ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టెక్నికల్ గా హై లెవెల్‌లో ఉండే ఈ సినిమా ఆడియన్స్‌కు విజువల్ ఫీస్ట్ ఇవ్వడం ఖాయం. ఇక 'డ్రాగన్' టైటిల్ ఫిక్స్ అయితే, త్వరలోనే టైటిల్ గ్లింప్స్ కూడా రానున్నట్లు తెలుస్తోంది.



# అందుకే లైమ్ లైట్‌లో ఉండలేకపోయా!



బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి.సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది.తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది.దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.

# వీరమల్లు.. మరోసారి పవన్ యాక్షన్ టాలెంట్!

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరిహర వీరమల్లు మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఆ పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్ లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎ.ఎం.రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్న ఆ మూవీ షూటింగ్ చివరి దశకు చేరుకుంది.అయితే హరిహర వీరమల్లు సినిమాకు గాను ఇప్పటికే పవన్ కళ్యాణ్.. తన సింగింగ్ టాలెంట్ ను మరోసారి బయట పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయన పాడిన సాంగ్ ను మేకర్స్ రిలీజ్ చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మరో విషయం రివీల్ అయింది. పవన్.. సినిమా కోసం యాక్షన్ కొరియోగ్రఫీ చేశారట.ఆ విషయాన్ని డైరెక్టర్ జ్యోతి కృష్ణ రీసెంట్ గా తెలిపారు. సినిమాలో ఒక యాక్షన్ సీక్వెన్స్ ను రూపొందించే బాధ్యతను పవన్ తీసుకున్నారని చెప్పారు. మూవీలో ఆరు సీక్వెన్స్ లు ఉన్నాయని పేర్కొన్నారు. అందులో 20 నిమిషాల పాటు సాగే సీక్వెన్స్ ను పవన్ రూపొందించారని.. అది సినిమాకు ఎంతో స్పెషల్ అని అన్నారు.హైదరాబాద్ లోని ప్రైవేట్ స్టూడియోలో 61 రోజుల పాటు షూట్ చేశామని, 1100 మంది పాల్గొన్నారని, పవన్ ఎంతో కష్టపడ్డారని తెలిపారు. గ్రౌండ్ వర్క్ చేసి.. ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్ తో డిస్కస్ చేశారని చెప్పారు. మూవీకి అదే హైలెట్ అని చెప్పి అంచనాలు పెంచారు. ప్రస్తుతం జ్యోతి కృష్ణ కామెంట్స్.. నెట్టింట వైరల్ గా మారగా.. పవన్ హార్డ్ వర్క్ ను అంతా కొనియాడుతున్నారు.మూవీ పట్ల డెడికేషన్ అంటే అది అని కామెంట్లు పెడుతున్నారు. మరోసారి పవన్ టాలెంట్ ను విట్నెస్ చేయనున్నామని చెబుతున్నారు. అదే సమయంలో జ్యోతి కృష్ణ.. సినిమా కోసం పగలు, రేయి కష్టపడుతున్నారని తెలుస్తోంది. ఆయనతోపాటు నిర్మాత ఏ ఎం రత్నం కూడా దగ్గరుండి మూవీ వర్క్ ను పర్యవేక్షిస్తున్నారని సమాచారం.ఇప్పటికే అనౌన్స్ చేసిన మే 9 రిలీజ్ డేట్ ను చేరుకోవాలని శతవిధాల ట్రై చేస్తున్నారని తెలుస్తోంది. దీంతో మేకర్స్ మూవీ కోసం బాగానే కష్టపడుతున్నారన్నమాట. అయితే చెప్పిన తేదీకి సినిమా రిలీజ్ అయ్యే అవకాశం లేదని ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే మేకర్స్ ఎలాంటి అప్డేట్స్ ఇవ్వడం లేదు. ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేయలేదు. కానీ మేకర్స్ మాత్రం పనులు కంప్లీట్ చేస్తున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM